SSR02A 234

ప్రజాశక్తి

వైద్య ఆరోగ్య

ప్రత్యేక సంచిక

Advt. Feature





గుంటూరుజిల్లా

జూన్ 2006

గుంటూరు కిడ్నీ సెంటర్

(కిడ్నీలు మరియు మూత్ర సంబంధిత వ్యాధుల చికిత్సా కేంద్రము)

కృష్ణాపిక్చర్ ప్యాలెస్ & లిటిల్ క్రిష్ణ కాంప్లెక్స్ ఎదురు, మెయిన్ రోడ్, కొత్తపేట, గుంటూరు- 1. ఫోన్ 2252123



Specialist in : ❖ కిడ్నిలు మరియు మూత్రావయవాలలో రాళ్ళుకు కుట్లు లేకుండా చికిత్స ❖ మూత్రం సరిగా రాక పోవుటకు (ప్రోస్టేట్ గ్రంధి వాపు, మూత్రనాళం సన్నబడుట) కుట్లు లేకుండా చికిత్స ❖ మూత్రావయవాల ఇన్‌ఫెక్షన్లు ❖ పిల్లలలో కిడ్నీవాపులు ❖ మూత్రంలో రక్తం పడుట ❖ మూత్రం లీకుఅవుట ❖ మూత్రావయవాల క్యాన్సర్లు (కిడ్నీ క్యాన్సర్, మూత్రాశయం క్యాన్సర్, అంగం క్యాన్సర్, బాజావికి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్) ❖ బీజకోశ వాపులు

డా॥ వి. వెంకటనాయుడు, M.S. Gen (JIPMER), M.Ch. Urology (JIPMER)

యూరాలజిస్ట్ & ఆండ్రాలజిస్ట్

గుంటూరు జిల్లా వాసులకు శుభాకాంక్షలు...

పీపుల్స్ ట్రామా & ఎమర్జెన్సీ హాస్పటల్

పాత సదాశివరావు గారి హాస్పటల్,ఓల్డ్ క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు. ఫోన్ : 0863 - 2220038, 2212123

యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేర్ రంగంలో వినూత్నమైన విధానాలతో ముందుకు సాగుతున్న మా హాస్పటల్ నూరు సంవత్సరముల గుంటూరు జిల్లా వైద్య రంగానికే ఒక మణిపూస అని తెలియజేయుటకు గర్వించుచున్నాము. జిల్లాలోనే కాదు కోస్తా ఆంధ్రాలోనే అతి తక్కువ ఖర్చుతో అత్యున్నతమైన ప్రమాణములతో ఇంటెన్సివ్ కేర్ ట్రీట్‌మెంట్ అందించుచున్న మా పీపుల్స్ ట్రామా హాస్పటల్ గత ఐదు సంవత్సరములలో సాధించిన విజయాలు ఎన్నో... ఎన్నెన్నో... జిల్లా ప్రజల సేవలో మేము ఇంకా ఎంతో సాధించాలని ఆశిస్తూ.

మా కొన్ని విజయాలు :

- 200కు పైగా మెదడులోని కణితలను విజయవంతముగా తొలగించుట
- ఎన్నో యాక్సిడెంటు కేసులకు, అత్యాధునిక పద్ధతుల ద్వారా విరిగిన ఎముకలకు శస్త్ర చికిత్స నిర్వహించుట.
- 250కు పైగా పురుగు మందు తాగిన వారికి వెంటిలేటర్ కేర్ ద్వారా ప్రత్యేక చికిత్స
- 100కు పైగా Poly trauma పేషెంట్లకు అన్ని విధములైన శస్త్ర చికిత్సలను ఒకేసారి అందించుట



మా వైద్య విభాగములు :

- యాక్సిడెంట్ మరియు ఎమర్జెన్సీ కేర్
- ఎముకలు మరియు కీళ్ల శస్త్ర చికిత్స
- మెదడు మరియు నరముల శస్త్ర చికిత్స
- Poisoing & Acute Medical Care
- వెంటిలేటర్ కేర్

Ambulance : 98491 72669

మా హాస్పటల్ నందు ఎమర్జెన్సీ కేసులు, అర్జెన్సీ లేని కేసులు కూడా 24 గం॥ క్వాలిఫైడ్ డాక్టర్లచే మాత్రమే చూడబడును.

శ్రీ గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మెమోరియల్

సుష్మిత ఆర్థో & ట్రామా కేర్ హాస్పిటల్

డా॥ రామలింగారెడ్డి గారి హాస్పిటల్ దగ్గర, గుంటూరు రోడ్డు, నరసరావుపేట - 522 601 ఫోన్ : 08647 - 229667

డా॥ జి. శ్రీనివాసరెడ్డి
M.S.(Ortho). FAGE.

డా॥ జి. సుష్మితరెడ్డి, B.R.T.T.



ప్రతి బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వినుకొండ లోని డా॥ చిన్నపరెడ్డి గారి హాస్పిటల్ నందు పరీక్షించబడును.

With Best Cimpliments
from...

Ph : 0863-2288555
2288556

KATURI
MEDICAL COLLEGE & HOSPITAL

KATURI NAGAR, GUNTUR - 522 019

శుభాకాంక్షలతో ...

గుంటూరు జనరల్ హాస్పటల్ (జిజిహెచ్)

ప్రజల పత్రిక ప్రజాశక్తి మెడికల్ & హెల్త్ ప్రత్యేక సంచికను వెలువరిస్తున్న శుభ సందర్భంగా

జిజిహెచ్ పరిధిలోని ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని కాంక్షిస్తూ ...

శ్రీమతి జి. జయలక్ష్మి, I.A.S.

జిల్లా కలెక్టర్

డా॥ కె.కె.డి. మలేశ్వరరావు

జిజిహెచ్, సూపరింటెండెంట్

మరియు హాస్పటల్ సిబ్బంది

శుభాకాంక్షలు...

ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యం, సుఖ శాంతులతో జీవించాలని అభిలషిస్తూ....

కృష్ణ నర్సింగ్ హోం

పాత పల్నాడ్ బస్టాండ్, నరసరావుపేట - 522 601

రిజిష్టర్ నెం.20774., ఫోన్ నెం : 08647 227492



డా॥ చదలవాడ కృష్ణమోహన్, M.B.B.S., D.T.C.D.,

పల్మోనాలజిస్ట్, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు గుండె, నెమ్ము, ఆయాసం, క్షయ(టిబి), ఎలర్జీ, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు. అత్యవసర చికిత్సా విధానంలో ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో, హైదరబాద్‌లో శిక్షణ పొందినారు. సింగరేణి కాలరీస్ లిమిటెడ్‌లో ఫిజీషియన్‌గా అనుభవం సాధించారు.

మా కృష్ణ నర్సింగ్ హోంలో కల్పించు వసతులు :

1) ఆయాసం ఎక్కువగా ఉన్న రోగులకు నెబులైజర్ ద్వారా కొద్ది క్షణాల్లోనే ఉపశమనం కల్పించబడును. 2) ఉపిరితిత్తుల భలం తెలుసుకుని పీక్‌ఫ్లోమీటర్ ద్వారా చికిత్స చేయబడును 3) ఇన్‌హేలర్స్ రోటోహెలర్స్ ద్వారా ఉబ్బస వ్యాధికి చికిత్స చేయబడును. 4) గుండె జబ్బులను ఇకోకార్డియోగ్రామ్ ద్వారా పరీక్ష చేసి రోగ నిర్ధారణ చేసి చికిత్స చేయబడును. 5) పిల్లల శ్వాసకోశ (నెమ్ము, ఆయాసం) వ్యాధులకు చికిత్స చేయబడును. 6) పల్స్ ఆక్సిమీటర్, కంప్యూటరైజ్డ్ ఇసిజి, పిఎంటి పరీక్ష, సెంట్రల్ ఆక్సిజన్ సప్లై, గ్లూకోమీటర్, శ్వాసకోశ వ్యాధుల అత్యవసర విభాగం (ఐఆర్‌సియు) మొదలైన సౌకర్యాలు కలవు.

కృష్ణ హాస్పిటల్స్

నాగసరపు రామారావు కాంప్లెక్స్, పల్నాడ్ రోడ్డు,నరసరావుపేట - 522 601

హెచ్.ఐ.వి., ఎయిడ్స్, స్కిన్ విభాగము

డా॥ చదలవాడ పూర్ణిమా శ్రీదేవి

M.B.B.S., D.V.,

హెచ్.ఐ.వి., ఎయిడ్స్, చర్మ వ్యాధుల ప్రత్యేక నిపుణులు

SSR03A234 A-10-8 W=77

శ్రీ కొణిజేటి రోశయ్య,
రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి

మెరుగైన వైద్యం అందిస్తాం : రోశయ్య

ప్రభుత్వ వైద్యశాలలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం రకరకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి కె రోశయ్య చెప్పారు. వైద్య ఆరోగ్య ప్రత్యేక సంచిక ప్రచురిస్తున్న సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు. వైద్యశాలల్లో గుండె విభాగానికి సంబంధించిన వైద్యుల కొరత ఉందని, దానిని నివారించేందకు రిటైర్డ్ అయిన గుండె విభాగం ప్రొఫెసర్లను సేవలందించేందుకు ముందుకు రావాలని కోరినట్లు చెప్పారు. అనుభవమున్న వైద్యులతో బోధనాసుపత్రుల్లో పనిచేయించేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు. మొదట బోధనాసుపత్రుల్లో సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బోధనలో అనుభవమున్న డాక్టర్లను ఆకర్షించేందుకు యుజిసి నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించేందుకు ప్రతిపాదనలు చేశామన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో ఖాళీగా ఉన్న వెయ్యి పోస్టులు భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ వైద్యశాల్లో పనిచేసేందుకు డాక్టర్లు ముందుకు రావడంలేదని, డాక్టర్లను ఆకర్షించేందుకు ప్రభుత్వ డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. శిథిలావస్తకు చేరిన వైద్యశాల భవనాల మరమ్మతులు, అవసరానికి అనుగుణంగా కొత్త భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆయుర్వేద, యునాని, హోమియో వైద్యాన్ని కూడా ప్రభుత్వ ఏరియా వైద్యశాల్లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దీనివల్ల వైద్యశాలకు వచ్చిన రోగికి అవసరమైన వైద్యం చేయించుకునేందుకు అన్ని అందుబాటులో ఉంటాయన్నారు. పేదలకు వైద్యం అందుబాటులో ఉండేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వసతులతో కూడిన భవనాలు, నిర్మించడం, డాక్టర్లను ఏర్పాటుచేయడం చేస్తున్నామన్నారు. వైద్యశాలల అభివృద్ధికి ఎక్కడికక్కడ వైద్యశాల సలహాకమిటీలను కూడా ఏర్పాటుచేశామన్నారు.

శుభాకాంక్షలతో ...

సాయి అమర్ అత్యాధునిక కంటి ఆసుపత్రి
ఐలాండ్‌సెంటర్, పొన్నూరు
డా॥ మన్నే చంద్రశేఖర్, M.B.B.S.,M.S.
కంప్యూటర్ కంటిపరీక్ష, కంటిస్కానింగ్, కాంటాక్ట్‌లెన్స్, శుక్లము తీసిన తరువాత (ఐఒఎల్) అద్దము అమర్చుట మొదలగు సౌకర్యములు కలువు.



లిఖిత్ సాయి చంద్ర పిల్లల ఆసుపత్రి
ఐలాండ్ సెంటర్, పొన్నూరు
డా॥ మన్నే శ్రీలత, M.B.B.S.,M.D.
N.I.C.U., P.I.C.U.
ఫోటోథెరపి, నెబ్యులైజేషన్, టీకాలు మొదలగు సౌకర్యములు కలవు

ప్రజలందరికీ అందుబాటులోకి వైద్యం

జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి

ప్రజలందరికీ వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్‌కుమార్ అన్నారు. ప్రజాశక్తి మెడికల్ స్పెషల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు ఇలా ఉన్నాయి.

ప్ర. ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేదు? దీనిపై మీ స్పందన ఏమిటి?

జ. ప్రభుత్వ వైద్యం ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నాం. ప్రత్యేకించి పల్నాడు ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నాం. పల్నాడులోని ఆసుపత్రులన్నీ అభివృద్ధి చేస్తున్నాం.

ప్ర. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల దుస్థితిపై మీ అభిప్రాయం?

జ. జిల్లాలో 72 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటిని సంస్కరించేందుకు శ్రీకారం చుట్టాం. మెడికల్ ఆఫీసర్లను కూడా ప్రభుత్వం నియమిస్తుంది.

ప్ర. పిహెచ్‌సిల్లో మందుల కొరత ఉంది కదా?

జ. మందుల కొరతను నివారించేందుకు ప్రభుత్వం ప్రతి పిహెచ్‌సికీ 60వేల రూపాయలు కేటాయించింది. అవసరమైన మందులు ఉన్నాయి. అత్యవసర సమయాల్లో ఈ నిధులతో మందులు కొనుగోలు చేస్తున్నాం.

ప్ర. పిహెచ్‌సిల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది కదా?

జ. జిల్లాలో 20కిపైగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యులు లేరు. ప్రభుత్వం త్వరలో పోస్టులు భర్తీ చేయడం వల్ల కొరత తీరుతుంది.

ప్ర. వైద్యులు రోగులకు అందుబాటులో ఉండటం లేదు? దీనిపై మీ స్పందన ఏమిటి?

జ. పనిచేసే కేంద్రం పరిధిలో వైద్యులు తప్పనిసరిగా ఉండాలని ఆదేశాలిచ్చాం. అంతేగాక వైద్యసిబ్బంది కూడా 24గంటలూ రోగులకు అందుబాటులో ఉండాలని సూచించాము.

ప్ర. 24గంటలూ పనిచేసే ఆస్పత్రులు ఎన్ని ఉన్నాయి?

జ. జిల్లాలో 24గంటలూ పనిచేసే ఆస్పత్రులు 19 ఉన్నాయి. వీటిలో నిరంతరమూ సేవలందించేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు.

ప్ర. సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ. సీజనల్‌గా ప్రబలే వ్యాధుల నిరోధానికి వివిధ రకాల ప్రచారం నిర్వహిస్తున్నాం. పోస్టర్లు, కరపత్రాల ద్వారా గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్ర. జిల్లాలో చికున్ గున్యా వ్యాధి తీవ్రత ఎలా ఉంది?

జ. చికున్ గున్యాను అరికట్టేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్ని రకాల చర్యలూ చేపట్టింది. 64మంది రోగుల రక్తపూతలు సేకరించి పూనేలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించాం. నలుగురికి పాజిటివ్ వచ్చింది. ప్రస్తుతం చికున్ గున్యా పూర్తిస్థాయిలో అదుపులో ఉంది.

ప్ర. కుటుంబ నియంత్రణ లక్ష్యాలు నెరవేరలేదుకదా?

జ. నిజమే. రాష్ట్రంలో కుటుంబ నియంత్రణలో గుంటూరు జిల్లా 22వ స్థానంలో ఉంది. లక్ష్యాలు సాధించేందుకు కృషిచేస్తున్నాం.

ప్ర. వైద్యశాఖలో ప్రభుత్వ పథకాల అమలు తీరు ఎలా ఉంది?

జ. వైద్యశాఖలో ఉన్న వివిధ పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళికను రూపొందించాం. ఎపిడిమిక్స్ తగ్గించడం, జాతీయ కుటుంబ ప్రయోజన పథకాలు లక్ష్యం చేరడం, ఆర్‌సిహెచ్ ఫేజ్-2 పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం.

8కోట్ల రూపాయలతో నూతన భవనాల నిర్మాణం

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.కె.డి.మల్లేశ్వరరావు

రానున్న కాలంలో జిల్లా వైద్యశాలలో ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో నూతన భవనాలను నిర్మిస్తున్నామని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.కె.డి.మల్లేశ్వరరావు చెప్పారు. ప్రజాశక్తి ప్రచురించే మెడికల్ స్పెషల్‌కు ఆయన ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలు వివరాలిలా ఉన్నాయి.

ప్ర. గుంటూరు జిల్లా సమగ్రవైద్యశాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక ఏమిటి?

జ. ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో నూతన భవనాలు నిర్మిస్తున్నాం. ఐఎన్‌టి, క్యాజువాలిటీ, రేడియోథెరఫి తదితర విభాగాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం.

ప్ర. సామాన్య ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయా?

జ. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతిరోగికీ సంపూర్ణ వైద్యసేవలందిస్తున్నాం. ఎంతో అనుభవజ్ఞులైన వైద్యులు ఇక్కడ ఉన్నారు. సాధ్యమైన మేరకు మెరుగైన వైద్యం అందజేస్తున్నాం.

ప్ర. అవుట్‌పేషెంట్ రోగులు ఎంతమంది వస్తున్నారు?

జ. రోజుకు వెయ్యిమందికిపైగా రోగులు వివిధ ప్రాంతాల నుండి వస్తున్నారు. అలాగే ఇన్‌పేషెంట్స్ సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది.

ప్ర. వైద్యుల కొరత ఎలా ఉంది?

జ. వైద్యుల కొరత తీవ్రంగానే ఉంది. ప్రస్తుతం 200 మంది డాక్టర్లు ఉన్నారు. ప్రభుత్వం వైద్యుల పోస్టులు భర్తీ చేస్తే మరింత మెరుగైన వైద్యులు అందించే అవకాశముంది.

ప్ర. కీలకమైన వార్డుల్లో పరికరాల కొరత ఉందికదా?

జ. ప్రస్తుతం ప్రభుత్వ సమగ్రవైద్యశాలలో ఎంతో అత్యాధునిక పరికరాలున్నాయి. కొన్ని వార్డుల్లో పరికరాల కొరత ఉన్నమాట వాస్తవమేనన్నారు. ప్రభుత్వం వాటిని సమకూర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్‌ఆర్‌ఐలు కూడా ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు అవసరమైన పరికరాలను బహూకరిస్తున్నారన్నారు.

ప్ర. మందుల కొరత ఉంది కదా?

జ. అవసరమైన మందులన్నీ ఆసుపత్రిలోనే లభిస్తున్నాయి. రోగులందరికీ ఉచితంగా మందులు ఇస్తున్నారు.

ప్ర. రోగులకు ఇచ్చే ఆహారం ఎలా ఉంది?

జ. రోగులకు ఇచ్చే డైట్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. నాణ్యతగల ఆహారాన్నే అందజేస్తున్నాం. భోజనంతో గుడ్డు, అరటిపండు కూడా ఇస్తున్నాం. మెనూలో సూచించిన పదార్థాలు తప్పనిసరిగా అందిస్తున్నాం.

ప్ర. పక్క జిల్లాల నుండి రోగుల రాక ఎలా ఉంది?

జ. ప్రకాశం, కృష్ణా, నెల్లూరు జిల్లాల నుండి పెద్దసంఖ్యలో రోగులు జిజిహెచ్‌కు తరలివస్తున్నారు.

ప్ర. అత్యవసర కేసులు ఎలా చూస్తున్నారు?

జ. జిజిహెచ్‌కి వచ్చేటువంటి అత్యవసర కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. వైద్యులు, సిబ్బంది పర్యవేక్షణలో రోగులకు అత్యవసర వైద్యం అందిస్తున్నాం.

ప్ర. జిజిహెచ్‌లో రక్షణ ఏర్పాట్లు ఎలా ఉన్నాయి?

జ. ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ప్రత్యేక పోలీసు బృందం 24గంటలూ గస్తీ తిరుగుతాయి. రోగులకు, వైద్య సిబ్బందికి ఎలాంటి ఇబ్బందీ కలుగకుండా రక్షణ చర్యలు చేపట్టాం.

SIMS

...an ideal tradition

Southern Institute of Medical Sciences

SIMS College of Physiotherapy (MPT)*
SIMS College of Physiotherapy (BPT)*
SIMS College of Pharmacy (B.Pharm)*+
SIMS College of Nursing [B.Sc(Nursing)]*
SIMS College of Medical Lab Technology [B.Sc(MLT)]*
SIMS College of Life Sciences (B.Sc.(Bio-Tech)*
SIMS School of Nursing (GNM)*
VIJAYA School of Nursing (GNM)*
SWAMY School of Nursing (GNM)*
VIJAYA & SWAMY M.P.H.W. (F) Training Institute (ANM)*
B.R. Vocational Junior College (Inter Vocational)*
SIMS Overseas Consultants

*Course Offered +for Approval

SIMS Group of Institutions

Affiliated to N.T.R. University of Health Sciences / Acharya Nagarjuna University / Board of Intermediate Education / Indian Nursing Council / APNMC / Govt. of A.P., Hyd.

Vijayawada Road, GUNTUR-522 001. A.P. ☎ 0863 - 2225201, 2321686, 2321489, 2321496, 2331527 Fax : 0863 2321686
Cell : 98495 03803, 9849470817, 98493 51247 WEBSITE : www.simsedu.com e-mail : info@simsedu.com

NVBDCP

చికున్ గున్యా వ్యాధిని నివారించండి !



1. వ్యాధి ముఖ్య లక్షణాలు :
   - ❖ హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం ❖ తలనొప్పి ❖ విపరీతమయిన కీళ్ళ నొప్పులు ❖ ఆకలి మందగించటం.
2. చికున్ గున్యా వ్యాధి కోడి మాంసం కాని, కోడి గ్రుడ్లు కాని తినడం వలన వ్యాపించదు.
3. చికున్ గున్యా వ్యాధి రావడానికి కోడి మాంసం (చికెన్) తినడానికి ఎలాంటి సంబంధం లేదు.
4. ఈ వ్యాధి 'ఈడిస్ ఈజిప్టి (టైగర్ దోమ)' దోమల ద్వారా వ్యాప్తి చెందుతుంది.
5. ఇది డెంగ్యూ వ్యాధిని కూడా వ్యాపింపచేస్తుంది.

చికున్ గున్యా వ్యాధిని వ్యాప్తిచేయు దోమలు పెరిగే ప్రదేశాలు

నీరు నిలువ ఉండే పాత టైర్లు, పాత బకెట్లు | ఎయిర్ కూలర్స్ | నివాస ప్రాంతాలలోని నీటి గుంటలు | పారేసిన కొబ్బరి బోండాలు | పూల కుండీలు | మూతలు లేని ఓవర్‌హెడ్ ట్యాంక్స్ | సిమెంటు తొట్లు | పాత రేకు డబ్బాలు

చికున్ గున్యా వ్యాప్తి చేయు దోమలు మన ఇంటి లోను, ఇంటి చుట్టూ ఉండే వస్తువుల్లో నీరు నిల్వ ఉంటే వాటిలో పెరుగుతాయి. ఇవి పగలే కుట్టును మన ఇంటి చుట్టు, ఇంటిలోను అనవసర నీటి నిలువలు అరికట్టండి ! చికున్ గున్యా, డెంగ్యూ వ్యాధులను కలిగించు దోమల పెరుగుదల నివారించండి

డా॥ కె. సురేష్‌కుమార్
జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి, గుంటూరు

డా॥ పి. అనిల్‌కుమార్
మలేరియా జిల్లా అధికారి, గుంటూరు

వాళ్లు హృదయంతో వైద్యం చేస్తారు!

- ఎస్. వెంకట్రావు

క్యూబా...కాస్ట్రో....సోషలిజం...ఈ మూడింటినీ విడిగా చూడ్డం, విడిగా చెప్పడం ఎవరి తరం కాదు. ఎందుకంటే ఈ మూడింటి లో ఏ ఒక్కటి లేకపోయినా అసంపూర్ణమే. ఇప్పుడు ఈ మూడు అంశాలకు మరొకటి తోడైంది. అది వైద్యం. మానవాళికి ఆహారం తరువాత అత్యంత ముఖ్యమైన వైద్యరంగం పేరు చెప్పగానే ప్రపంచానికే ఆదర్శవంతమైన క్యూబా వైద్యం గుర్తుకు వస్తుంది. ఇప్పటికిప్పుడు ప్రపంచంలోని సుమారు 80కి పైగా దేశాల్లో పనిచేస్తున్న 27,000 మందికి పైగా క్యూబా వైద్యులు గుర్తుకొస్తారు. ఇటీవల భూకంపం సంభవించిన పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని దుర్గమమైన మంచుకొండల్లోగాని, వెనిజులా రాజధాని కారకాస్ శివారు కొండలపై వెలసిన మురికివాడల్లోగాని, సహారా దిగువ ఆఫ్రికా దేశాల్లోని మారుమూల పల్లెల్లోగాని, లాటిన్ అమెరికా, మధ్య అమెరికా దేశాల్లో పెను తుఫానులకు సర్వస్వం కోల్పోయిన అభాగ్యుల్లోగాని ఎక్కడ చూసినా హృదయాలతో పనిచేస్తున్న మానవతా మూర్తులైన క్యూబా డాక్టర్లే గుర్తుకొస్తారు. సోషలిజం దివిటీ పట్టుకుని మానవాళికి ముఖ్యంగా లాటిన్ అమెరికా ప్రజలకు భవిష్యత్ మార్గం చూపిస్తున్న క్యూబా నేడు వైద్య రంగంలో ప్రపంచానికంతటికీ దిశానిర్దేశం చేస్తోంది. అందుకే క్యూబా అంటే కాస్ట్రో, క్యూబా అంటే సోషలిజం మాత్రమే కాదు, నేడు క్యూబా అంటే ప్రజారోగ్యానికి ఒక ఉదాహరణగా మారింది. క్యూబా అంటే పీడిత మానవాళికి కూడూ, గూడూ, గుడ్డేకాదు వైద్యం ఎలా అందించాలో చూపించే మహోన్నత ఆదర్శం అయ్యింది.

ఏకధృవ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన అమెరికా, ప్రపంచానికి ఆయు ధాలు ఎగుమతి చేస్తోంది. యుద్ధాలు ఎగుమతి చేస్తోంది. హింస ఎగుమతి చేస్తోంది. మర ణాలు ఎగుమతి చేస్తోంది. కాని ప్రపంచంలోని ఒక వర్ధమాన దేశం, గత నలభై ఏళ్లకు పైగా అమెరికాచేత అష్టదిగ్బంధనానికి గురైన ఒక చిన్న దేశం అయిన క్యూబా నేడు ప్రపంచానికి వైద్యం ఎగుమతి చేస్తోంది. వైద్యులను ఎగుమతి చేస్తోంది. మందులు ఎగుమతి చేస్తోంది. లక్షలాది ప్రాణాలు కాపాడే ఆరోగ్యం ఎగుమతి చేస్తోంది. భూకంపం సంభవించిన పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు ప్రపంచమంతా సాయం అందించింది. కొన్ని దేశాలు డబ్బు పంపాయి. కొన్ని హెలీకాప్టర్లు, టెంట్లు, ఆహారం పంపాయి. కాని ఏ దేశమూ చేయని సాయం, భూకంపం సందర్భంగా ప్రజలకు అత్యవసరంగా కావలసిన వైద్యులను ఒక్క క్యూబా మాత్రమే పంపింది. దుర్గమమైన హిమాలయ పర్వతాల్లో రెండు వేలమందికి పైగా క్యూబా డాక్టర్లు, వైద్య సిబ్బంది నెలల తరబడి బాధితులకు చేసిన వైద్య సాయాన్ని చూసి, వేలాది శస్త్రచికిత్సలు చేసి వందలు వేల ప్రాణాలు కాపాడిన వైనం చూసి ప్రపంచమంతా సంభ్రమాశ్చర్యాలు వ్యక్తం చేసింది. మానవతా మూర్తులైన క్యూబా డాక్టర్లకు హ్యాట్సాఫ్ చెప్పింది. చివరికి పాక్ అధ్యక్షుడు ముషరఫ్ కూడా వారికి శిరస్సువంచి అభివం దనం చేశాడు.

ఎక్కడ అవసరమైతే
అక్కడ క్యూబా వైద్యులు

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భూకంప బాధితులు సహాయం కోసం క్యూబా 2,260 మందితో కూడిన 'హెల్త్ బ్రిగేడిస్టాస్'ను పంపింది. వీరిలో 1400 మంది డాక్టర్లు. మిగిలిన వారు హెల్పర్లు. 45 రోజులపాటు కాశ్మీర్‌లోని అనేక వైద్య క్యాంపుల్లో వీరు రెండు లక్షలమందికి పైగా బాధితులకు వైద్యం చేశారు. వేలాది మంది ప్రాణాలు కాపాడారు. వెనిజులాకు క్యూబా 22,000 మంది వైద్యులను పంపింది. వారు ఆ దేశంలోని పేద ప్రజల్లో వైద్యం చేస్తున్నారు. వెనిజులా-క్యూబా సంయు క్తంగా చేపట్టిన 'బారియో ఆడెంట్రో' కార్య క్రమంలో భాగంగా క్యూబా వైద్యులు వెనిజు లాలో పనిచేస్తున్నారు. ఒక్క 2004 సంవత్సరం లోనే 50,000 మంది వెనిజులా ప్రజలకు క్యూబా డాక్టర్లు కంటి ఆపరేషన్లు చేశారు. హోండు రాస్, నికరాగువా ఆఫ్రికాలోని నమీబియా, జింబాబ్వే వగైరా 80కి పైగా దేశాల్లో క్యూబా డాక్టర్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడుగాని, పేద ప్రజలకు వైద్యం అందించడం కోసం గాని పనిచేశారు, ఇప్పటికీ చేస్తున్నారు.

ఈ ఏడాది హరికేన్ 'స్టాన్' బారిపడి గ్వాటిమాలాలో వేలాదిమంది చనిపోయారు. క్యూబా 600 మందితో కూడిన వైద్య బృందాన్ని వెంటనే అక్కడకు పంపి అనేక వందలమంది ప్రాణాలు కాపాడింది. అప్పటికే గ్వాటిమాలాలో ఉన్న 200 మంది శాశ్వత క్యూబా వైద్యుల తో కలిసి వారు మొత్తం 1,44,816 మందికి వైద్యం చేశారు. అమెరికాలో ఇటీవల న్యూ ఆర్లీన్స్ నగరాన్ని సర్వ నాశనం చేసిన హరికేన్ కత్రినా బాధితులకు సేవ చేయడం కోసం 1,905 మంది వైద్యులతో కూడిన బృందాన్ని రాజధాని హవానాలో సిద్ధం చేసి ఉంచింది. అయితే అమెరికా వీరికి వీసాలు ఇవ్వ నిరాకరించడంతో వారు సహాయానికి వెళ్లలేకపోయారు. ఒకవైపు అమెరికా క్యూబా ప్రజలమీద ఆర్థిక దిగ్బంధనం విధించిన నేపథ్యంలో, క్యూబాకు చెందిన అయిదుగురు దేశభక్తులను అమెరికా జీవిత ఖైదు విధించిన నేపథ్యంలో కష్టాల్లో ఉన్న అమెరికా ప్రజలకు సేవచేయడం కోసం క్యూబా డాక్టర్లు ముందుకు రావడమంటే మూర్తీభవించిన మానవత్వం కాకుంటే మరేమిటి?

మధ్య అమెరికా దేశమైన హోండురాస్ రాజధాని తెగుచిగల్పలో ఇటీవల వేలాది మంది కార్మికులు, విద్యార్థులు, మున్సిపల్ మేయర్లు, వృత్తినిపుణులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపారు. వారి డిమాండేమిటో తెలుసా? 'క్యూబా డాక్టర్లను తగ్గించొద్దు!' 1998 నవంబర్‌లో హరికేన్ 'మిచ్' హోండురాస్‌ను సర్వనాశనం చేసినప్పుడు క్యూబా అక్కడికి పెద్ద వైద్య బృందాన్ని పంపింది. వారు తుఫాను బాధితులకు వైద్యం చేయడమే కాకుండా హోండురాస్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు దేశంలోని మారుమూల ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించారు. 63 లక్షల మందిని పరీక్షించారు. వైద్యం అందిం చడం కోసం 4,37,000 ఇళ్లకు వెళ్లారు. 1,20,000 శస్త్ర చికిత్సలు చేశారు. 17,000 కాన్పులకు హాజరయ్యారు. కాని అమెరికా ఒత్తి డితో ఈ ఏడాది సగం మంది క్యూబా వైద్యు లను తగ్గించాలని హోండురాస్ ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రజలనుండి తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. 'హోండురాస్ డాక్టర్లు వెళ్లడానికి నిరాకరించిన మారుమూల గ్రామా లకు కూడా క్యూబా డాక్టర్లు వెళ్లి వైద్యం చేస్తున్నారు" అని పాపులర్ బ్లాక్ (పిబి) సమన్వయ కర్త అయిన జువాన్ బరహోనా అసోసియేటెడ్ ప్రెస్‌తో అన్నాడు. "వాళ్లు హోండురాస్‌లోని అత్యంత పేద ప్రజల నమ్మకాన్ని, గౌరవాన్ని, ప్రేమను సొంతం చేసుకున్నారు. అటువంటి క్యూబా డాక్టర్ల సంఖ్యను తగ్గించడమంటే మానవాళికి వ్యతిరేకంగా నేరం చేయడమే" అని ఆయన అన్నాడు. మొత్తం దేశంలోని 298 మంది మేయర్లను ఈ విషయంలో ఒకేతాటి మీదకు తెచ్చి సంఘటిత పరిచిన కోలినాస్ నగర మేయర్ మాట్లాడుతూ "ప్రభుత్వం ఈ చర్యతో 25 లక్షలమంది హోండురాస్ ప్రజలకు వైద్యం లేకుండా చేస్తోంది....కాని ఇది జరక్కుండా మా మేయర్లందరం పోరాడతాం" అని అన్నాడు. కోలినాస్ నగరం రాజధాని తెగుచిగల్పకు 200 కిలోమీటర్ల దూరంలో ఉంది.

ఉచిత శిక్షణ

విదేశాల్లోని పేదలకు, ప్రకృతి వైపరీత్య బాధితులకు వైద్యచేయడమే కాదు, పేద ధనిక తేడా లేకుండా అన్ని దేశాల్లోని పేద ప్రజలకు వైద్యవిద్యలో ఉచిత శిక్షణ ఇస్తున్న ఏకైక దేశం కూడా క్యూబా కావడం విశే షం. 1959లో క్యూబాలో విప్లవ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి అక్కడ ఉన్న వైద్యుల సంఖ్య 3000 మాత్రమే. అప్పటివరకు దేశంలో వైద్య విద్యనభ్యసించే వారిలో మెజారిటీ విదేశాలకు, ముఖ్యంగా అమెరికాకు తరలి వెళ్లిపోయేవారు. మిగిలిన వారు కూడా ధనికులకు వైద్యం చేసే వారు. అటువంటిది విప్లవానంతరం అయిదు దశాబ్దాల కాలంలో క్యూబా 85,000 మంది వైద్యులను →

తయారు చేసుకున్నది. వీరంతా ఈనాడు దేశంలోని ప్రజలందరికీ వైద్యం చేయడమే కాదు ప్రపంచంలో ఎక్కడ ప్రజలు ఆపదలో ఉంటే అక్కడికల్లా వెళ్లి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం క్యూబాలో మరో 78,759 మంది వైద్య విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో మెడిసిన్ చదువుతున్నవారు 28,071 మంది కాగా 2,758 మంది డెంటిస్ట్రీ, 19,530 మంది నర్సింగ్, 28,400 మంది హెల్త్ టెక్నాలజీ చదువుతున్నారు. ఈ మొత్తంలో 11,154 మంది విదేశీయులున్నారు.

'ఒకరికి చేప ఇస్తే ఒకేసారి తినేస్తారు, అదే చేపలు పట్టడం నేర్పిస్తే జీవి తాంతం చేపలు తింటారు' అన్న నానుడిని అనుసరించి క్యూబా ప్రభుత్వం లాటిన్ అమెరికా, ఆఫ్రికా ఖండాలకు చెందిన వేలాదిమంది పేద విద్యార్థులకు వైద్యవిద్య నేర్పి వారివారి దేశాలకు పంపుతోంది. దీనికోసమై ఆరేళ్ల క్రితం [illegible] హవానాకు దగ్గరలో 'లాటిన్ అమెరికన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్' (ఎల్ఏఎస్ఎం) అనే మల్టీ స్పెషాలిటీ వైద్య విద్యాలయాన్ని నెలకొల్పింది. ఈ విద్యాలయంలో ఆరేళ్ల వైద్యవిద్య పూర్తి చేసుకుని మొట్టమొదటి బ్యాచ్ వైద్యులు గత ఏడాది బయటకు వచ్చారు. ఈ సందర్భంగా హవానాలోని కార్ల్ మార్క్స్ థియేటర్‌లో జరిగిన గ్రాడ్యుయేషన్ ఉత్సవ కార్యక్రమంలో ఫైడల్ కాస్ట్రో ప్రసంగిస్తూ వారికి [illegible] బోధ చేశారు. క్యూబాలో ఉచితంగా వైద్యవిద్య నభ్యసించిన పేద విద్యార్థులంతా తమ తమ దేశాలకు వెళ్లి పేద ప్రజలకూ, బాధాసర్ప ద్రష్టులకూ వైద్యం చేయాలని ఆయన ఉద్బోధించారు. ఏడాది క్రితం [illegible] క్యూబాలో మొత్తం 3,612 మంది విదేశీ విద్యార్థులు ఉచితంగా వైద్య విద్యనభ్యసించారు. ప్రస్తుతం లాటిన్ అమెరికా వైద్యవిద్యాలయంలో సుమారు 12,000 మంది విదేశీ విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. వీరంతా 83 దేశాలనుండి వచ్చిన పేద విద్యార్థులు కావడం విశేషం. వీరిలో దక్షిణ అమెరికా ఖండంలోని దేశాలనుండి 5,500 మంది, మధ్య అమెరికా ఖండంనుండి 3,244 మంది, మెక్సికో, అమెరికాల నుండి 489 మంది, పోర్టోరికో నుండి ఇద్దరు ఉన్నారు. ఘనత వహించిన అమెరికా నుండి కూడా 65 మంది పేద నల్లజాతి యువకులు ఇక్కడ ఉచిత శిక్షణ పొందుతుండడం విశేషం. వీరితో బాటు ఆఫ్రికా ఖండం నుండి 777 మంది, మధ్య ప్రాచ్యం నుండి 42 మంది, ఆసియా నుండి 61 మంది, ఐరోపా నుండి ఇద్దరు వైద్య విద్యనభ్యసిస్తున్నారు. వీరు కాకుండా 'బారియో ఆడెంట్రో' కార్యక్రమంలో భాగంగా క్యూబా 22,043 మంది వెనిజులా విద్యార్థులకు వైద్యవిద్యనందిస్తోంది.

Cell. 9392055065

డబ్బుల్లో కొలవగలమా?

ఒక చిన్న దేశం, వర్థమాన దేశం, అమెరికా ఆర్థిక దిగ్బంధనం, కుట్రలు, కుయుక్తుల వల్ల అష్టకష్టాలు పడుతున్న దేశం ప్రపంచానికి అందిస్తున్న ఈ సహాయాన్ని డబ్బుల్లో కొలవడం సాధ్యమా? నిజానికి సాధ్యం కాదు కాని మార్కెట్ ఆధార ప్రపంచం లో అన్నిటినీ డబ్బుతో కొలుస్తున్నట్లే క్యూబా అందించే సేవలను కూడా కొలిస్తే ఏమవుతుంది? అమెరికాలో ఒక విద్యార్థికి వైద్య విద్యనందించాలంటే అతని కుటుంబం 3 లక్షల డాలర్లు ఖర్చు చేయాలి. ఆ లెక్కన క్యూబా 12,000 మంది వర్థమాన దేశాల విద్యార్థులకు శిక్షణ నిస్తున్నదంటే అది ఆయా దేశాలన్నిటికీ కలిపి 360 కోట్ల డాలర్లు ఉచిత సాయం అందిస్తున్నట్లే. రూపాయల్లో లెక్కిస్తే ఇది 16,000 కోట్లు. ఏడాదికి క్యూబా అందిస్తున్న సాయం ఇది. ఈ లెక్కన పదేళ్లలో అది ప్రపంచానికి 1,60,000 కోట్ల రూపాయలు అందిస్తుందన్న మాట. అమెరికా వంటి పెద్ద దేశం చమురుకోసం, సంపద కోసం ప్రపంచ ప్రజలను పీడిస్తుంటే ఇంత చిన్న క్యూబా ప్రపంచానికి అంత సాయం ఎలా చేయగలు గుతోంది. ఆ రహస్యం ఏమిటి? కాస్ట్రో దీనికి సమాధానం చెప్పాడు: "డబ్బు పెట్టుబడికన్నా మానవ పెట్టుబడి చాలా ఉన్నతమైనది. మానవ పెట్టుబడి అంటే కేవలం విజ్ఞానం మాత్రమే కాదు- అన్నిటికీ మించి ఆత్మసాక్షి, నీతి, సౌహార్ధత, నిజమైన మానవత్వం, త్యాగనిరతి, హీరోయిజం, నిజాయితీతో దీర్ఘకాలం పని చేయడం. నేను చెప్పిన ఈ పెద్దపెద్ద సంఖ్యలన్నీ నిజమైనవే. పెట్టుబడిదారీ మార్కెట్టులో వాటికి ఆ వెల ఉంది. కాని వాటికోసం పెద్దగా వస్తు వనరులేమీ అక్కరలేదు. మానవ వనరులు సరిపోతాయి. ఇవి ఏ దేశంలోనైనా దొరుకు తాయి" అని కాస్ట్రో యువ డాక్టర్లకు చెప్పాడు.

క్యూబాకు తోడైన వెనిజులా

సర్వస్వాన్ని డబ్బుతో కొలిచే నయా-ఉదారవాద ప్రపంచీకరణ ప్రపంచంలో క్యూబా నిర్వహిస్తున్న ఈ మానవతా యజ్ఞానికి ఒక కొత్త భాగస్వామి లభ్య మైంది. హ్యూగో ఛావెజ్ నేతృత్వంలోని వెనిజులా అది. రెండు దేశాలూ కలిసి లాటిన్ అమెరికాలోని 60 లక్షల మంది ప్రజలకు కంటి చికిత్సలు చేయడానికి ఈ ఏడాది ఒక కార్యక్రమం తీసు కున్నాయి. దీని ప్రకారం క్యూబా, వెనిజులాలో కలిసి కరిబియన్ దేశాల నుండి వచ్చిన 25,000 మందికి, క్యూబాలోని లక్ష మందికి, వెనిజులా లోని మరో లక్షమందికి, దక్షిణ, మధ్య అమెరికా దేశాలకు చెందిన 1,20,000 మందికి కంటి శస్త్రచికిత్సలు, వైద్యం చేస్తాయి. ఈ కార్యక్రమానికి 'మిషన్ మిరకిల్" అని పేరు పెట్టారు. 'బారియో ఆడెంట్రో' కార్యక్రమం కింద గత ఏడాది 50,000 మంది వెనిజులా ప్రజ లకు ఉచిత కంటి చికిత్స చేశారు.

వైద్యం-మానవత్వం

క్యూబా వైద్యులకు చికిత్స కన్నా రోగాల నివారణ ముఖ్యం. వారి వైద్య విధానపు కేంద్రీకరణ చికిత్స మీద కాదు, రోగాల నివారణ మీద. మహా ఘనమైన అమెరికాలో స్తోమత లేక, వైద్యబీమా కట్టలేక 40 శాతం మంది ప్రజలు వైద్యులను సంప్రదించడం మానుకు న్నారు. వారి ప్రాణాలమీదకు వచ్చినప్పుడు మాత్రమే ఆసుపత్రులకు వెళుతున్నారు. వెళ్లలేనివారు ఛస్తున్నారు. కాని క్యూబాలో ప్రజ లందరూ వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ప్రతి ఆరుమాసాలకొకసారి వైద్యులు ఇంటికి వచ్చి అన్ని పరీక్షలు చేసి వెళ్లే దేశం క్యూబా. సోషలిజం అంటే అదే. అసలైన మానవత్వం అంటే అదే.

ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో ప్రజలకు సేవచేయడంలో కూడా క్యూబా వైద్యులు ఇదే మానవతా దృష్టిని ప్రదర్శిస్తారు. ఇటీవల ఆక్రమిత కాశ్మీర్‌లో భూకంప బాధితులకు సహాయం చేయడం కోసం వాలంటీర్‌గా అక్కడకు వెళ్లిన అంతర్జాతీయ వాలంటీర్ బృందం సభ్యుడు షర్మీన్ ఒబైద్ చినోయ్ తన 'కాశ్మీర్ డైరీ'లో ఏం రాశాడో చూడండి:

బాస్సియన్, పాకిస్తాన్: సోమవారం, డిసెంబర్ 12వ తేదీ, 2005:

"బాలకోట్ పరిసరాల్లోని పర్వ తాలను మంచు దుప్పటి కప్పేసింది. రాత్రి ఉష్ణోగ్రత మైనస్ 15 డిగ్రీలకు పడి పోయింది. ప్రజలు వేడికోసం ఒకరినొకరు ఒదిగిపట్టుకుని పడుకుంటున్నారు. భూకంపం వల్ల బాలకోట్ శ్మశానంగా మారింది. ఇక్కడ ప్రతిఒక్కరిదీ హృదయాన్ని బద్దలు చేసే విషాధగాథ. ...హెలీకాప్టర్‌లో ఖాన్‌పూర్ మెడి కల్ క్యాంపువద్ద దిగాం. ఇక్కడ ఉచిత మందులు, వైద్యపరీక్షలు, ఎక్స్‌రే, ఇసిజి, అల్ట్రాసౌండ్ పరికరాలున్నాయి. క్యూబా డాక్టర్లు దీన్ని నడుపుతున్నారు. ఈ ప్రాంతంలో ఎముకలు విరిగిన వారు, న్యూమోనియా, శ్వాసకోసవ్యాధులు, మూత్రపిండాల సమస్యలు, అతిసార, మూత్రకోశ వ్యాధులు, భూకంపం షాక్ వల్ల వచ్చే మానసిక వ్యాధులతో బాధపడుతున్న వారు క్యూబా వైద్యుల సేవల్లో ఎంతో గొప్ప ఉపశమనం పొందుతున్నారు...

మంగళవారం డిసెంబర్ 13వ తేదీ 2005:

ఉదయం ఏడు గంటలకే రోగులు బారులు తీరి నిలబడ్డారు. వారు తమ టెంట్లనుండి మైళ్ల పర్యంతం నడిచి వచ్చారు. క్యూబా డాక్టర్లు ఇక్కడ గొప్ప ప్రతిష్ట సంపాదించారు. వారి మానవతా ధోరణి ప్రజల్లో వారి పట్ల చాలా గౌరవ భావం పెంచింది. వారి సందేశం చాలా స్పష్టం. "మేం ఇక్కడ ఉన్నది సాధ్యమైనంత మందికి సాయం చేయడానికి." భట్టి (క్యాంపు డైరెక్టర్) వద్ద ఈ డాక్టర్లు ఉర్దూ నేర్చుకుంటున్నారు. అప్పుడు స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడొచ్చన్నది వారి భావన. వారి నిబద్ధత ఇక్కడ పనిచేస్తున్న ఇతర సహాయచర్యల కార్యకర్తలకు గొప్ప స్ఫూర్తిని స్తోంది. 25 ఏళ్ల కిరన్ బీబీ ముగ్గురు పిల్లలూ భూకంపంలో చనిపోయారు. ప్రాణాపాయంలో ఉన్న మిగిలిన ఒక్క బిడ్డనూ చేతులమీద తీసుకొస్తే క్యూబా డాక్టర్లు ఆ బిడ్డను రక్షించారు. ఆమె ఉద్వేగంతో కళ్లనీళ్లపర్యంతమై ఏడుస్తోంది. డాక్టర్లకు కృతజ్ఞతలు చెబుతోంది. ఆ రోజు సాయంత్రం నేను కొద్దిమంది క్యూబా డాక్టర్లతో కూర్చున్నాను. వారు ఇంతదూరం వచ్చి ఎందుకింత సేవచేస్తున్నారు. క్యూబాకూ పాకిస్తాన్‌కూ పెద్దగా దౌత్యసంబంధాలు కూడా లేవు. పైగా రెండు దేశాల ప్రజలకూ మధ్య సంస్కృతిలోగాని, భాషలోగాని, మతంలోగాని సారూప్యత కూడా లేదు. కాని వీరు ఇంత దూరం వచ్చి ఇంతగా మానవతా సాయం చేస్తుండడం చూసి మాకు చాలా ఆశ్చర్యం వేసింది. 1500 మంది డాక్టర్లు ఇటువంటి 30 క్యాంపుల్లో ఆరు మాసాల పాటు పనిచేయడానికి వచ్చారు.....

→

వాళ్లు హృదయంతో వైద్యం చేస్తారు!

డిసెంబర్ 16, 2005: నీళ్లు గడ్డకట్టేస్తున్నాయి. ఆ చల్లని నీటితోనే మొహం కడుక్కున్నాను. క్యాంపులో క్యూబా నర్సులు చొక్కామీద చొక్కా తొడుక్కుని గ్యాస్ హీటర్ వద్ద చలి కాచుకుం టున్నారు. ఈ క్రిస్టమస్‌కి ఇంటికి వెళ్లడం కుదరదు కదా అని ఒకామె అంటుంటే మనకేం ఈ తెల్లని మంచుకొండల్లో ఎంచక్కా క్రిస్టమస్ జరుపుకుంటున్నాం అని ఒకామె జోక్ చేస్తోంది. మా వలంటీర్ దళం తిరుగు ప్రయాణానికి సన్నద్ధమవుతోంది. మరో దళం వస్తుంది. మా స్నేహితులిద్దరు హాజీ కదీర్ అనే వ్యక్తిని మోసుకుని వచ్చారు. అతని మూత్రపిండాలు చెడిపోయి బాధతో అరుస్తున్నాడు. క్యాంపులోని క్యూబా డాక్టర్ జువాన్ ఆల్బెర్టో వెంటనే అతనికి నొప్పి నివారించే ఇంజక్షన్ ఇమ్మని ఆదేశిం చాడు. కాని ఖదీర్ తల గట్టిగా ఊపుతూ అరుస్తున్నాడు..“ నాబిడ్డలు. అందరూ పోయారు. ఒక్కడన్నా మిగల్లేదు. నా బిడ్డను నాకివ్వండి...” నేను అతనేమంటున్నానో ఆల్బెర్టోకు వివరించబోయాను. కాని ఆయన అక్కర్లేదని వారించాడు. విషాదం అనే భాషను అనువదించక్కరలేదు. బాధ అనే భాష ప్రపంచ మంతా ఒక్కటే.....” (వరల్డ్ వలంటీర్స్ వెబ్‌లో చినోయ్ ఈ డైరీని ఉంచాడు.)

బాధ అనే ప్రపంచ భాషను అర్థం చేసుకున్నారు గనుకనే క్యూబా డాక్టర్లు అన్ని ప్రాంతాలకూ, బాధామయ జీవితాలు ఎక్క డుంటే అక్కడికి పోతున్నారు. పోగలుగుతున్నారు. వారికి ఆ భాష నేర్పిందెవరు? ....డబ్బులా? వ్యాపారమా? లాభాలా? నయా-ఉదార వాదమా? కెరియరిజమా?...కాదు అవేవీ కావు. క్యూబా ప్రజలు నిర్మించుకున్న సమాజం వారికి ఆ భాష నేర్పింది. డబ్బుకూ, లాభనష్టాలకూ అతీతంగా మానవుడు కేంద్రంగా, మానవత్వం కేంద్రంగా నిర్మించిబడిన సోషలిస్టు సమాజం నేర్పింది. డబ్బు, లాభాలే గీటురాయిగా ఆలో చించే నయా-ఉదారవాదులకు ఈ భాష అర్థం కాదు.

ప్రాథమిక దశలోనే డాక్టర్‌ని సంప్రదించాలి

డాక్టర్ ఎన్.వెంకటరమణ, పొన్నూరు

ప్రాథమిక దశలోనే డాక్టర్‌ని సంప్రదిస్తే తక్కువ ఖర్చుతో రోగాలను త్వరితగతిన నయం చేయవచ్చని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్.వెంకటరమణ పేర్కొన్నారు. పట్టణంలో మెరుగైన వైద్యం, డాక్టర్లు ఉన్నప్పటికీ ప్రజల్లో అవగాహన లేక నగరాలకు తరలిపోతున్నారని అన్నారు. కార్పొరేట్ హాస్పిటళ్ల మోజులో పడి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని చెప్పారు. అవసరం మేరకే పరీక్షలు చేయించాల్సి ఉండగా, అవగాహన లేక డబ్బును వృథా చేసుకుంటున్నారని అన్నారు. మన రాష్ట్రంలో షుగర్ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారని చెప్పారు. దానికి కారణాలు మానసిక ఒత్తిడి, తగ్గిన శారీరక వ్యాయామమే ప్రధాన కారణాలు. గతంలో వంశపారంపర్యంగా ఈ జబ్బు అధికంగా వస్తుండేది. ప్రస్తుతం షుగర్ వ్యాధి ఎవరికైనా వచ్చే అవకాశాలు ఉన్నాయి.

షుగర్ వ్యాధి లక్షణాలు : విపరీతమైన దాహం, ఎక్కువసార్లు మూత్ర విసర్జన జరగడం, కళ్లు మసకబారడం, గాయాలు మానకపోవడం, అనారోగ్యం, నీరసం, నిస్సత్తువ, బరువు కోల్పోవడం మొదలైనవి.

వ్యాధి దుష్పరిణామాలు : రక్తంలో చక్కెర ఎక్కువశాతం ఎక్కువ రోజులు ఉన్నట్లయితే నరాలు, మూత్ర పిండాలు, కళ్లకు, రక్త నాళాలకు దీర్ఘ వ్యాధులు సంభవిస్తాయి. రక్తపోటు అధికంకావటం, గుండెజబ్బు, కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం, పక్షవాతం, నపుంసకత్వం, చూపు కోల్పోవడం మొదలైనవి రావచ్చు. కాని షుగర్‌ను అదుపులో ఉంచుకుంటే దుష్పరిణామాలను అరికట్టవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు : మించిన భారం ఉండరాదు.

ప్రతిరోజూ వ్యాయామం చేయడం, క్రమం తప్పకుండా రక్తపరీక్షలు చేయించడం, పాదరక్షలు లేకుండా నడవరాదు. ఆహారపు నియమాలు పాటించడం, మందులు సక్రమంగా వాడాలి.

శుభాకాంక్షలతో ...
డా॥ కెకెడి మల్లేశ్వరరావు గారు
జిజిహెచ్ సూపరింటెండెంట్
డా॥ జె. విజయలక్ష్మి గారు
(ఎ.డి)
సుఖవాసి శ్రీనివాసరావు
డైట్ క్యాంటీన్ జిజిహెచ్, గుంటూరు
ఫోన్ : 9849966066

Sri Vasavi Poultray Medicals
All kinds of Poultry Medicines, Vaccines feed Suppliments and D.C.P.
Shop No. 2 Vysya Vidyanidhi Hostel Building,
Prakasam Road, Ganganammapet,
TENALI - 522 201
☎ : 551470, 229470(S), 225540(R),
Cell : 9866567123
V. Hari Prasad

శ్రీనివాస పిల్లల వైద్యశాల

టెలిఫోన్ ఎక్ఛేంజి ఎదురుగు, సత్తెనపల్లి - 522 403
రిజిస్ట్రేషన్ నెం. 14554
ఫోన్ : 08641-232296

డా॥ వై. సుధాకరరావు
M.B.,B.S.D.C.H
పిల్లల వైద్యనిపుణులు

20సం॥లపైగా పిల్లల వైద్యంలో అనుభవంగల వైద్యనిపుణులు. అనుభవం గల స్టాఫ్, అనుక్షణం పేషంట్‌కేర్. తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం

హాస్పటల్ నందు సౌకర్యములు :

- బరువు, నెలలు తక్కువ పిల్లలకు ఎ/సి ఇంక్యుబేటర్, Open Care వార్మర్
- ఊపిరి సరిగ్గా అందని పిల్లలకు CPAP మరియు కామెర్లకు ఫోటోథెరపీ
- రక్తంలో ఆక్సిజన్ పరిమాణం తెలిపే పల్స్ ఆక్సిమీటర్ మరియు కార్డియక్ మానిటర్
- సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్, ఆయసంకు నెబ్యులైజర్ - అన్ని రకముల వ్యాది నిరోధక టీకాలు ఇవ్వబడును

ప్రజాశక్తి వైద్య, ఆరోగ్య ప్రత్యేక సంచిక వెలువరిస్తున్న శుభసందర్భంలో మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు. సరైన ఆరోగ్య పద్ధతులు పాటిస్తూ ప్రతి ఒక్కరు తమ జీవితాన్ని సుఖమయం చేసుకునేందుకు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని ఆశిస్తూ సదా మీ సేవలో ..

వంశీ స్పెషాలిటీ హాస్పిటల్

స్టేట్ బ్యాంక్ ఎదురు, సత్తెనపల్లి

వైద్యరంగంపై ప్రత్యేక సంచిక వెలువరిస్తున్న ప్రజాశక్తికి అభినందనలు ...

డా॥ పొట్ల అరుణకుమారి, M.B.B.S
శ్రీరాధాకృష్ణ నర్సింగ్ హోం
Regd No. 16570
పాతబస్టాండ్ సెంటర్
సత్తెనపల్లి - 522 403
ఫోన్ : 232227

SIVA MEDICAL SYSTEM

ENTERPRISES 1984
Guntur - Visakhapatnam - Karimnagar

13-2-70/A, 2nd Lane, Gunturivarithota,
Kothapet, Guntur-1
Ph : 0863-222753 Fax : 0863 - 2214288

WE SELL :

Operation Theatre Equipment :
O.T. Table, O.T. Light, O.T. Safe, Autoclave, Anaesthesia Machine, "Suction Unit 'Venky' Surgical Diathermy Unit

Physiotherapy Equipment :
Shortave Diathermy Unit, Ultra Sound therapy, Muscle Stimulator, Tration Unit, IFT, CPM, Vaccum Therapy Unit, Laser Therapy

Neonatal Equipment :
Incubator, Radiant Warmer, Photo Therapy Unit, Resuscitation Unit

Life Saving Equipment :
Pulse Oximeter, Monnal DM Ventilator, Horus Ventilator, Oxygen Concentrator

క్లిష్ట పరిస్థితుల్లో వైద్య రంగం

వైద్య రంగం పరిస్థితి ప్రస్తుతం క్లిష్టంగా ఉందని, అటు ప్రజలకు, ఇటు డాక్టర్లకు ఇబ్బందిగా ఉందని ప్రముఖ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ కిషోర్ అన్నారు. ప్రజలలో ఇంకా మూఢనమ్మకాలు పూర్తిగా తొలగిపోలేదని అన్నారు. రోగాలను సరిగ్గా అంచనా వేయకపోవటం జరుగుతుందని, అనారోగ్యంగా ఉంటే డాక్టర్‌ను సంప్రదిస్తే వెంటనే నయమవుతుందని అన్నారు. వైద్య రంగంలో జరిగే చిన్న ఘటనలను మీడియాగా పెద్దదిగా చూపడం వల్ల అనార్థాలు జరుగుతున్నాయని కిషోర్ పేర్కొన్నారు. రోగికి, డాక్టర్‌కు మధ్య సంబంధం గురించి మాట్లాడుతూ గతంలో డాక్టర్‌పై నమ్మకం ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని వివరించారు. గతంలో ఫ్యామిలీ డాక్టర్స్ ఉండేవారని, ప్రస్తుతం కన్స్యూమర్ యాక్టు తీసుకురావటం వల్ల ప్రజలకు నమ్మకం తగ్గిందని, ప్రైవేట్ సెకార్టులో ఖర్చు అదనంగా ఉంటున్నదని అంత మాత్రాన వైద్యం వ్యాపారంగా మారలేదని కిషోర్ పేర్కొన్నారు. డాక్టర్ల మధ్య సంబంధాలు బాగానే ఉన్నాయని అన్నారు. అలాగే ప్రజలు, డాక్టర్లు, మీడియా సహకరించుకోవాలని అన్నారు. కొత్తగా వచ్చే నర్సింగ్ హోం జిఓ వల్ల ఎవరు హాస్పటల్స్ నడపలేరని, అందువల్ల జిఓను ఎదుర్కోటానికి తాము సిద్ధంగా ఉన్నామని కిషోర్ తెలిపారు. అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) తరపున ఎడ్యుకేషన్‌కు కార్యక్రమం తీసుకోబోతున్నామని దీనిలో అన్ని రంగాల వారిని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని తెలిపారు. జిల్లా మొత్తం 13 బ్రాంచీలు ఐఎంఎ తరపున ఉన్నాయని, దీనిలో మొత్తం 1000 మంది సభ్యులుగా ఉన్నారని తెలిపారు.



డాక్టర్ ఎన్.కిషోర్
జిల్లా ప్రెసిడెంట్,
ఇండియన్ మెడికల్
అసోసియేషన్(ఐఎంఎ)
గుంటూరు

ఐఎంఎ డిమాండ్లు ఇవే..

నర్సింగ్ హోం చట్టాన్ని రద్దు చేయాలని, వైద్య వృత్తిని ప్రభుత్వం కమర్షియల్‌గా కాకుండా సేవారంగంగా గుర్తించాలి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి కొన్ని మినహాయింపులు, తెలిసి తెలియని వైద్యాన్ని నమ్మవద్దని, మంచి వైద్యుని సంప్రదించి రోగ నివారణ చేసుకోవాలని, డాక్టర్‌ను వేరుగా చూడవద్దని, డాక్టరు కూడా మనిషి అనేది గుర్తుంచుకోవాలి.

చికున్‌గున్యా వ్యాధి - నివారణ

చికున్‌గున్యా జ్వరం వైరస్ వలన వస్తుంది. ఇది పులిదోమ ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాదు. కాని జ్వరం నొప్పులతో కొన్ని రోజులు మంచం పట్టవలసిన పరిస్థితి తప్పదు.

వ్యాధి లక్షణాలు : దోమ కుట్టిన 2-4 రోజులలో సాధారణ జ్వరం చలితో వస్తుంది. జ్వరంతో పాటు కీళ్ళ నొప్పులు మొదలవుతాయి. జ్వరం 2-3 రోజులతో తగ్గుతుంది. కాని వాపు, కీళ్ళ నొప్పులు నెల రోజుల పాటు ఉండే అవకాశం ఉంది. ఈ లక్షణాలు కనపడగానే వెంటనే చికిత్స కోసం దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి, లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి వైద్య సౌకర్యం పొందాలి.

చికిత్స: పారాసెటమాల్ మరియు డైక్లోఫినాన్ బిల్లలు వాడితే జ్వరం, నొప్పులు తగ్గుతాయి. చికున్‌గున్యా వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స లేదు. వ్యాధి లక్షణాలను బట్టి డాక్టరు సలహా ప్రకారం మందులు వాడాలి. ఈ వ్యాధికి వ్యాక్సిన్ లేదు.

వ్యాధి నివారణ చర్యలు : ఈ వ్యాధి మన ప్రాంతమునకు కొత్తగా వచ్చినది. టైగర్ దోమ ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాధి వ్యాప్తి చెందుతున్నట్లు ఇప్పటి వరకు తెలిసిన సమాచారము.

1. సాధారణముగా ఈ దోమ పగటి పూటే మనుషులను కుడుతుంది. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలి. కిటికీలకు, తలుపులకు, దోమలు లోపలికి రాకుండా మెష్ అమర్చుకోవాలి. కాళ్ళు, చేతులు పూర్తిగా దుస్తులతో కప్పుకోవాలి.
2. ఇండ్లలోని కూలర్‌లు, టైర్లు, diposable glass, కొబ్బరిచిప్పలు, కుండీలలోని నీటిని వారమునకు ఒకసారి ఖాళీచేసి ఎండబెట్టుకోవాలి. Follow one day "dry day" once in a weak
3. ఇంటి పైన ఉన్న నీటి ట్యాంకులకు ఎల్లప్పుడూ మూత ఉండేలా చూడాలి.
4. ఇంటి చుట్టుప్రక్కల పగిలిన సీసాలు, కొబ్బరి బోండాలు, ఖాళీ డబ్బాలు, ఖాళీ డ్రమ్ములు, పనికిరాని టైర్లు, కుండీలలో నీరు నిలవకుండా చూసుకోవాలి.

గర్భిణులు పాటించాల్సిన జాగ్రత్తలు

డాక్టర్ ఎం.లీలాకృష్ణకుమారి ఎంబిబిఎస్, డిజిఓ

తొలిసారి గర్భం ధరించిన స్త్రీ అనేక విషయాలను తెలుసుకొనుటకు ఉత్సాహాన్ని చూపుతుంది. ఆమెకు గర్భం గురించి, పుట్టబోయే బిడ్డ గురించి, తరువాత ఆ బిడ్డ పెరుగుదల మొదలగు విషయాలు తెలుసుకోవాలి. గర్భవతి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరీక్ష చేయించుకోవాలి.

ఎలాంటి ఆహారం తీసుకోవాలి

గర్భిణులు ప్రోటీనులు, ఐరన్, కాల్షియం, విటమిన్లు ఎక్కువగా కలిగిన పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలి.

గర్భవతికి ఆ సమయంలో వచ్చే అస్వస్థతలు

గర్భవతికి గర్భకాలంలో ముఖ్యంగా ఉదయం సమయంలో వాంతులు, గుండె మంటగా ఉండటం, మలబద్ధకం, నడుమునొప్పి, చర్మం దురదలు రావటం, అకస్మాతుగా కళ్లు తిరిగి పడిపోవడం వంటివి రావచ్చు.

గర్భిణీ స్త్రీలలో రక్తహీనత

అనారోగ్యస్థితిలో ఉన్న గర్భిణీలలో రక్తంలోని హిమోగ్లోబిన్ శాతం ఉండాల్సిన దాని కంటే తక్కువ ఉంటే దానినే రక్తహీనత లేదా ఎనీమియా అంటారు. పోషకాహారం లోపంగల గర్భిణీ స్త్రీలలోను, బాలింతలలోను ఇది ఉంటుంది.

ఎనీమియా లక్షణాలు ఎలా ఉంటాయి :

నాలుక, పెదవులు, చర్మం, గోళ్లు పాలిపోవుట, అలసట, బలహీనత, దడ, శ్వాస పీల్చుటలో ఇబ్బంది కలగడం, ముఖం, కాళ్ల వాపు, విరోచనాలు, తరచూ గర్భధారణలు, గర్భస్రావములు జరగటం.

సిజేరియన్ అంటే ఏమిటి అసలు ఎందుకు చేయాలి :

కాన్పు మామూలు కంటే కష్టంగాను లేదా తల్లి, బిడ్డలు ఇరువురికి ప్రాణాపాయస్థితి కలుగునని భావించినపుడు గర్భం ధరించిన 28వారాల తరువాత పిండం గర్భాశయం నుండి ఉదరం కింద భాగాన గాటుపెట్టి పిండాన్ని బయటకు తీయడాన్ని సిజేరియన్ ఆపరేషన్ అంటారు. ఇది నిర్వహించేందుకు కారణాలు. పిండం ఎక్కువ బరువు ఉండటం. బొడ్డు తాడు జారుట గర్భంలో పిండం పొజిషన్ అడ్డంగాగాని, వెడల్పుగాగాని ఉన్నప్పుడు పిండానికి అపాయకర పరిస్థితి సంభవిస్తుంది. అందువల్ల ఈ ఆపరేషన్ తప్పనిసరిగా చేయాల్సి వస్తుంది. పైజాగ్రత్తలతోపాటు గర్భవతి అయిన స్త్రీ రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు చేయించుకుని డాక్టర్ సలహా మేరకు విశ్రాంతి తీసుకోవాలి.

ప్రజలందరూ సుఖ, శాంతులతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ....

వెంకటేశ్వర తల్లి పిల్లల వైద్యశాల
రాజ్యలక్ష్మి సంతాన సాఫల్య కేంద్రం

పల్నాడు రోడ్డు, నరసరావుపేట. - 522 601. ఫోన్ : 08647 - 227557

డా॥ జి.హరిబాబు,
M.D., (Paed.,)
పిల్లల వైద్య నిపుణులు
నియోనేటాలజిస్ట్

డా॥ జి.సునీత,
M.D., (Gyn, & Ob)
స్త్రీల ప్రసూతి వైద్యనిపుణులు
లాప్రోస్కోపి సర్జన్, ఫెర్టిలిటి స్పెషలిస్ట్

మా వైద్యశాలలో అందుతున్న సేవలు :

- ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ (T.V.S. Probe)
- స్పెర్మ్ బ్యాంక్ (I.U.I. Pregnancy)
- లాపరోస్కోపిక్ సర్జరి- ఇంక్యుబేటర్/ వార్మర్
- ఫోటోథెరపి ◆ అన్ని రకముల టీకాలు
- 24 గంటల ఎమర్జెన్సీ కేర్

- డాక్టర్ గారు ఇచ్చిన మందుల వలన రియాక్షన్ వచ్చినట్టయితే మందులు వాడటం ఆపేసి వెంటనే డాక్టరు గారిని సంప్రదించగలరు.
- ఉదయం 8 గం॥ నుంచి 10 గం॥ వరకు మాత్రమే ఫోన్ ద్వారా అపాయింట్‌మెంట్ కలదు. వారిని మధ్యాహ్నం 1 గం॥ నుంచి 2 గం॥ వరకు మాత్రమే చూడబడును.

ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం కలగాలని కోరుకుంటూ...

వెంకటేశ్వర నర్సింగ్ హోం

ప్రకాష్‌నగర్, నరసరావుపేట - 522 601.
ఫోన్ : 08647 - 230543

డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,
ఎం.ఎస్.
శస్త్ర వైద్యనిపుణులు

మా హాస్పిటల్‌కు విచ్చేయు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు

1. డా॥ రామకృష్ణ, ఎం.డి.
నెమ్ము, ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు (ప్రతి ఆదివారం ఉదయం)
2. డా॥ సూర్య కుమారి, ఎండి. ఎం.సిహెచ్.
మూత్రపిండముల వ్యాధుల నిపుణులు, (ప్రతి నెలా 1, 3వ ఆదివారములు)
3. డా॥ నాగకిషోర్, ఎం.ఎస్., ఎం.సిహెచ్.,
జీర్ణకోశ, క్యాన్సర్ వ్యాధి నిపుణులు.

సామాన్యులకు అందుబాటులో ఆధునిక వైద్యం

- పల్స్ ఆక్సీమీటర్, అల్ట్రాసౌండ్ స్కానర్, ఇసిజి మానిటర్ వంటి ఆధునిక వైద్య పరికరాలతో పేదలకు అందుబాటులో వైద్య సేవలు.
- ఎక్స్‌రే, అధునాతన మెడికల్ ల్యాబ్, ఫార్మసి 24 గంటల సేవలు
- పురుగు మందు తాగిన వారికి కృత్రిమ శ్వాస అందిచే పరికరం అందుబాటులో
- లాప్రోస్కోపిక్ ఎక్విప్‌మెంట్ ద్వారా కోత, కుట్లు లేకుండా పెద్ద ఆపరేషన్లు చేయబడును.

పేద గర్భిణీ స్త్రీలకు ప్రతి రోజు ఉచితంగా స్కానింగ్ తీయబడును

ప్రజాశక్తి వైద్యఆరోగ్య ప్రత్యేక సంచికను పచురించుచున్న శుభాసందర్భంలో వారికివే మా అభినందనలు ..



డా॥ ముమ్మలనేని రమేష్, M.S., (Gen)
రేపల్లె

- శ్రీమతి ఇందిరా దేవి నర్సింగ్ హోమ్
- శ్రీ ముమ్మలనేని శీతారామయ్య కార్డియాక్ సెంటర్
- ముమ్మలనేని శీతారామయ్య ఛారిటబుల్ ట్రస్టు
- రాఘవ విద్యానిలయము
- మహాలక్ష్మీఆయిల్‌కంపెనీ
- పేరేచర్ల ఫిల్లింగ్ స్టేషన్

ఎయిడ్స్ వ్యాధికీ చికిత్స వుంది

ఉచితంగా ఇచ్చినా సరే జీవితాంతం రిట్రో వైరల్ మందులు వాడనే వద్దు

హెచ్.ఐ.వి. అనగానే ఎయిడ్స్ కాదు. ఎయిడ్స్ అనగానే మరణం కాదు. ఎయిడ్స్ వ్యాధికి కె.ఆర్.పాలీక్లినిక్ సి.డి.సి. సెంటర్‌లో చికిత్స ఉంది. ఈ చికిత్స ఇంగ్లీష్ మెడిసిన్, కేరళీయ ఆయుర్వేద, హోమియోపతి, సిద్ధ, యునాని, ప్రకృతి వైద్యం మొదలయిన దేశీయ, విదేశీయ వైద్య విధానాలలో అర్హులైన వైద్యనిపుణులు ద్వారా చేయబడుతుంది.

ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధి కాదు (WHO)

డా॥ కైతరపు రవీంద్ర
M.B.,B.S.,D.V.
ఎయిడ్స్, చర్మ, సుఖ మరియు సెక్స్ వైద్య నిపుణులు
అపాయింట్‌మెంట్ కొరకు : 9346630017
0866-2439200, 08645-236429

కె.ఆర్. పాలీక్లినిక్ & నర్సింగ్ హోమ్

నక్కల రోడ్, విజయవాడ-2
ఫోన్ : 0866-2439430, 2439200

గరల్స్ హైస్కూల్ ఎదురుగా, మంగళగిరి, గుంటూరు జిల్లా
ఫోన్ : 08645-236429

చెడు అలవాట్లు మానండి. ఎయిడ్స్, వ్యాధికి దూరంగా ఉండండి

శుభాకాంక్షలతో ...

మీ

శ్రేయోభిలాషి

తెనాలి

రమణి డయాబెటిక్ & సర్జికల్ కేర్

చిలకలూరిపేట రోడ్డు, నరసరావుపేట - 522 601

రిజిష్టర్ నెం.14046. ఫోన్ : 08647 - 222818

డా॥ అన్నె రామమోహన్‌రావు

M.B.B.S., M.S.A.S.M.S., M.R.S.S.D.I.

మా వైద్యశాల నందు అందించు ప్రత్యేక వైద్య సేవలు :

- ❖ అత్యాధునిక పరికరములతో రక్త నాళములు మరియు నరముల పరీక్షలు
- ❖ తద్వారా డయాబెటిక్ ఫుట్, నపుంసకత్వము మరియు పక్షవాతము రాకుండా నివారించే అవకాశం.
- ❖ అన్ని జనరల్ ఆపరేషన్లు ప్రత్యేక శ్రద్ధతో చేయబడును.

షుగరు వ్యాధి లక్షణాలు :

1) అధిక ఆకలి, దాహం, మరియు మూత్రము అధికముగా అగుట.
2) త్వరితముగా బరువు తగ్గుట.
3) అలసట ఎక్కువగా నుండుట.
4) పాదాలు తిమ్మరిగానూ, మంటగానూ ఉండుట
5) కాలి గాయములు త్వరగా తగ్గక, ఎక్కువగా చీము పట్టుట.
6) మగవారిలో అంగముపై చర్మము తరచూ చిట్లుట.

శుభాకాంక్షలతో ...

శ్రీ వెంకటేశ్వర ఆర్థోపెడిక్ హాస్పటల్ & ఫిజియోథెరపి సెంటర్

మెయిన్‌రోడ్, పిడుగురాళ్ల - 522 413. ఫోన్ : 252920(హౌస్)

డా॥ రావిపాటి వెంకటేశ్వర్లు

M.B.B.S., D. Ortho

ఎముకలు, కీళ్ళు, నరములు, పోలియో శస్త్ర వైద్యనిపుణులు

మా హాస్పటల్ ప్రత్యేకతలు

1. సి-ఆరమ్ ఇమేజ్ ఇంటెన్సిఫైయర్ (C-ARM Image Intensifier) అత్యాధునిక వైద్య విధానంతో అన్నిరకముల ఆపరేషనులుపై మిషన్‌నందుగల టి.వి.లో చూస్తూ అతి తక్కువ టైములో శస్త్ర చికిత్స చేయబడును.
2. డా॥ కె. హీరాలాల్ B.P.T. (Physiotherapist) గారిచే ఫిజియోథెరపి సెంటర్‌నందు Ultrasound, I.F.T., TENS వంటి పరికరములతో మోకాళ్ళ నొప్పలకు, నడుముల నొప్పలకు, మరియు అన్నిరకముల దీర్ఘకాలిక కీళ్ళ, నరముల, కండరముల నొప్పలకు ప్రత్యేక వైద్యము చేయబడును. (డా॥ కె. హీరాలాల్ గారు 24 గంటలు ఫిజియోథెరపి సేవలు అందిస్తారు)
3. కంప్యూటరైజ్డ్ హైఓల్టేజ X-Ray మిషన్ కలదు. Bed Side X-Ray కూడా తీయవచ్చును.
4. ఎమర్జెన్సీ, యాక్సిడెంట్ కేసులు అన్ని వేళల చూడబడును.
5. స్పెషల్ రూములు. ఎ.సి. రూములు సౌకర్యము కలదు.
6. 24 గంటలు డాక్టర్స్, నర్సింగ్, మెడికల్ మరియు ల్యాబ్ సౌకర్యములు కలవు.

శుభాకాంక్షలు

పువ్వాడ హాస్పిటల్స్

పల్నాడు బస్టాండ్, నరసరావుపేట - 522 601. ఫోన్ : 08647 225464

డా॥ పువ్వాడ సూర్యనారాయణ, M.S., జనరల్ సర్జన్

డా॥ పువ్వాడ సాయిలక్ష్మి M.B.B.S. స్త్రీల ప్రసూతి వైద్య నిపుణులు

హాస్పటల్ నందు ప్రత్యేకతలు

✤ అత్యవసర కేసులయిన పాముకాటు, తేలుకుట్టుట, పురుగుమందు త్రాగి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి 10 సంవత్సరముల అనుభవం కలిగిన **డా॥ పువ్వాడ సూర్యనారాయణ** గారి ఆధ్వర్యంలో వైద్యసేవలు పేదవారికి అందుబాటులో కలవు. ✤ కుక్క, నక్క, కోతి మొదలైన జంతువులు కరచిన యెడల దానికి అవసరమగు మంచి చికిత్సలు చేయబడును. ✤ గుండె, నెమ్ము, ఆయాసం, క్షయ (టిబి) ఎలర్జి, ఉపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు. ✤ అన్ని రకముల స్త్రీల వ్యాధులకు, గర్భిణీ స్త్రీలకు ఎల్లవేళలా వైద్యసేవలు అందించుటకు అనుభవజ్ఞులైన **డా॥ పువ్వాడ సాయిలక్ష్మి** గారి ఆధ్వర్యంలో స్త్రీల విభాగము.

గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులకు అన్ని వేళలా అత్యవసర వైద్యము చేయబడును

అందరికీ ఆరోగ్యం - మా అభిమతం
శ్రీ విజయ రాఘవ హోమియో క్లినిక్
5-4-7, అంగర వారి వీధి, పాత పల్నాడ్ బస్టాండ్,
నరసరావుపేట - 522 601 ఫోన్ : 08647 - 224560
డా॥ టి.విద్యా రాఘవ
M.D.(Hom).
Homoeo Physician.
సరియైన వ్యాధి నిర్ణారణ మెరుగైన చికిత్స
దీర్ఘకాలిక వ్యాధులకు పూర్తిగా నయం చేయబడును.
పూర్తి స్థాయి కంప్యూటరైజ్డ్ క్లినక్
చికెన్ గున్యా వ్యాధిని మూడు రోజుల్లో పూర్తిగా నివారణ
24 గంటల కడుపులో నొప్పి వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్సా విధానం.

శుభాకాంక్షలతో ...
నేహ ఆర్థోపెడిక్ & ట్రామా క్లినిక్
కొత్తపేట, గుంటూరు. సెల్ : 9885003626
(సెంటర్ ఫర్ సూపర్ స్పెషాలిటీ ఆర్థోపెడిక్ కేర్)
రాష్ట్ర గవర్నర్
శ్రీ సుశీల్ కుమార్‌షిండే గారి
చేతుల మీదుగా బంగారు
పథకం పొందుచున్న
డా॥ అన్నపురెడ్డి జగన్మోహన్‌రెడ్డి,
M.B.B.S.,M.S. (Ortho)
డా॥ అన్నపురెడ్డి జగన్మోహన్‌రెడ్డి, M.B.B.S.,M.S. (Ortho)
